THE ANDHRAPATRIKA-MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 152 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 2-9-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

గైర్ ముల్కీల ప్రతికూలాందోళన జరిపే వారిపై కఠిన చర్య

మద్రాస్‌లో కమ్యూనిస్టు-ప్రజాపార్టీల సమ్మేళనం

లక్నో ఒప్పందంవల్ల విచ్ఛిన్నం కాదని ఆచార్య కృపలానీ ప్రకటన

పూనా, ఆగస్టు 31 : "సోషలిస్టు ప్రజాపార్టీల సమ్మేళన మద్రాసు రాష్ట్రంలోని కే. ఎమ్. పి. పి. కమ్యూనిస్టు పార్టీల పొత్తుకు యిష్టి భంగమూ కలిగించదు. ఈ పొత్తు శాసనసభా కార్యకలాపాలకుమాత్రమే వర్తిస్తుంది. దేశంలోని యితర భాగాలలో యిట్టి పొత్తులు యేర్పరచుకోడానికి అంగీకరించం" అని కే. ఎమ్. పి. పి. పార్టీ అధ్యక్షుడు ఆచార్య జె. బి. కృపలానీ నేడిక్కడ ప్రకటించారు.

తిరువాన్కూరు గ్రామాల్లో నిరుద్యోగం!

రెండులక్షల ప్రజల దీనస్థితి

తిరువనంతపురం, ఆగస్టు 31: తిరువాన్కూరు-కొచ్చిన్ సంస్థానంలోని తీర ప్రాంతాలైన అంబలపుజా, చేర్తాల తాలూకాలలో దుర్భరమైన నిరుద్యోగం మూలంగా రమారమి 50 వేల కుటుంబాలు, వారిపై ఆధారపడిన 2 లక్షల మందిలో సహా భుక్తికి బాధపడుతున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

నారవర్తకంలో ప్రపంచం మొత్తానికి పెద్ద కేంద్రమైన తిరువాంకూరు-కొచ్చిన్ సంస్థానంలోని నారపరిశ్రమకు జన్మకేంద్రాలైన అంబలపుజా, చేర్తాలలే యిప్పుడు పెద్ద దెబ్బ తిన్నాయి.

నిరుటితో పోల్చి చూస్తే ఈయేడు నార ధరలూ, నార వస్తువుల ధరలూ సగానికి సగం పడిపోయాయి. సుమారు 200 నూనె మిల్లులూ, నార ఫ్యాక్టరీలు పూర్తిగా మూలపడినాయి.

హైదరాబాద్‌ప్రభుత్వం తీవ్ర హెచ్చరిక

ఉద్యోగులనియామకంలోఎవరికీ అన్యాయం జరగలేదని స్పష్టీకరణ

హైదరాబాదు, ఆగస్టు 31: గైర్ ముల్కీలపై ప్రతికూలాందోళన కొనసాగించేవారిపై ప్రభుత్వం కఠినమైన క్రమశిక్షణ చర్య తీసుకోదలచిందనీ, అవసరమైతే ఎంత కష్టమైనాసరే, దట్టంకూడా లేగలమనీ హైదరాబాదు ప్రభుత్వం నేటి రాత్రి ఒక ప్రకటన చేసింది.

ఈ ఉద్యమానికి కారకులైనవారు దీని పరిణామాలను సావధానంగా పరిశీలించి, అతిప్రమాదకరమైన ఈ ఆందోళనను ఉపసంహరించి వేస్తారని ఆశిస్తున్నట్లు కూడ ప్రభుత్వంవారు ఆ ప్రకటనలో తెలిపారు. వివేచనలేని ఇటువంటి తెలివిమాలిన పనులు రాష్ట్రానికీ రాష్ట్రానికీ మధ్య విద్వేషాలు పెంచడం మాత్రమే కాక ఇదివరకే నీరసించిపోయిన విద్యార్థుల క్రమశిక్షణను అడుగంట నాశనం చేస్తాయనీ, స్వార్థపరులు తియ్యనిమాటలతో విద్యార్థులను ముందు పెట్టి స్వార్థసాధనకు వినియోగించుకొంటున్నారనీ ప్రభుత్వంవారు తమ ప్రకటనలో విశదీకరించారు. పరుల మాటలకు లొంగిపోయి అవ్యక్తంగా ఇందులోకి దిగిన విద్యార్థుల పై ప్రభుత్వం మెతుకని, విలాటి చర్యతీసుకోకుండా, చూచి చూడనట్లు ఊరుకొని వుంటే విద్యార్థుల ఆగడాలు మితిమీరి పోయిన పొత్తలు విరవస్తున్నాయనీ, పోలీసులపైన రాళ్లు రువ్వటం, పంపుల్ని పట్టుకొని కొట్టడం వంటి రౌడీ చేష్టలకు కూడ వారు దిగినట్లు తెలుస్తున్నదనీ, ఇది చాల విచారకరమనీ ప్రభుత్వం పేర్కొంటారు.

"పరాయివారిని ఇప్పటికింకా పలువురిని తెచ్చి సంస్థానోద్యోగాలలో పెడుతున్నారనే సందర్భం అబద్ధం. ఇదివరకెప్పుడో అట్లా జరిగినవారి, స్థానికులలో అర్హులైనవారు దొరకనందువల్ల పరాయివారిని తెచ్చి పెట్టాము. ఇతరరాష్ట్రాల నుంచి అరువు తెచ్చుకొన్న ఉద్యోగస్థులను చాలామందిని ఇటీవలనే స్వరాష్ట్రాలకు పంపించివేశాము. విహాయిప్పనిసరియైన వారిని కొద్దిమందిని మాత్రం ఉంచుకొన్నాము. రాష్ట్రోద్యోగాలు రాష్ట్రవాసులకేనని ...

... సంభవించుచున్న పరిస్థితులలో పరాయి వారిని ఉద్యోగాలకు తెచ్చిపెట్టకూడదని వాదించడం పట్టి అసమంజసమైన పని. ఇండియన్ రిపబ్లిక్కులో ఎక్కడైనా సరేనా నిరభ్యంతరంగా నివసించవచ్చుననీ, ఇష్టంవచ్చిన వృత్తి వ్యాపారాలు అవలంబించి బ్రతుకవచ్చుననీ భారత రాజ్యాంగం ప్రతి భారతీయునికి యిచ్చిన ప్రాథమిక హక్కులకే ఇది పూర్తిగా భంగకరమనీ ప్రభుత్వంవారు స్పష్టంగా వివరించారు.

ఆందోళనకారులకు ముఖ్యమంత్రి హెచ్చరిక

పోలీసులకు విశేషాధికారాలు ఇచ్చినట్లు ప్రకటన

సికిందరాబాదు, సెప్టెంబరు 1: హైదరాబాదు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు నేడుదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, ముల్కీ ఆందోళన సాగిస్తున్న వారిని తీవ్రంగా హెచ్చరించారు. అనవసరక్షోభ కలిగించే వారిపై గట్టి చర్యలు తీసుకొని సద్దుమణపలసిందిగా పోలీసులకు ఆదేశం చేసినట్లు కూడ ఆయన చెప్పారు. ఇండియన్ యూనియన్‌నుంచి వచ్చిన కొందరి మీద ఈ ఆందోళనలు చెలరేగిన సంఘటనలు తమ దృష్టికి చాలా అందాయనీ, మొన్న మొన్న ఒక నాడు మాజీ మంత్రి నవాబ్ జైన్‌యార్‌జంగ్ బహదూరు గారు తమ కారిని చేను పోతూవుంటే ఈ ఆందోళనకులు ఆయనను నిలవవేసి 'నీవు ముల్కీవేనా' అని అడిగినట్లు తెలిసిందని రామకృష్ణరావుగారు ఆందోళనకుల ఆగడాలను వివరించారు. ఈ ముల్కీ-గైర్ ముల్కీ విషయం విచారించడానికి ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లుకూడా ఆయన సెలవిచ్చారు.

కాశ్మీర్‌పై మళ్లీ దండయాత్ర

పాకిస్తాన్ సిద్ధమౌతున్నట్లు ఢిల్లీ అధికారవర్గాల భావన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: పాకిస్తాన్ లేదు లేదు అంటూ, తిరిగి కాశ్మీర్‌మీద ఇంకో గొంటెజాతి దండయాత్రను ప్రారంభం చేయవచ్చునని ఢిల్లీ అధికారపరిశీలకులు భావిస్తున్నారు.

ఆగస్టు 29వ తేదీనాడు న్యూయార్క్ టైమ్సు పత్రిక ప్రకటించిన వార్తలు ఆధారంగా వీరు ఈ సిద్ధాంతాన్ని ...

... గనుక యుద్ధవిరమణ భిన్నంఅయితే, అందుకు పాకిస్తాన్ ఎంతమాత్రం బాధ్యత వహించదనికూడా ఈ ఉద్యోగులు తనతో మాట్లాడుతూ స్పష్టంచేసినట్లు, ఈ విలేఖరి తన పత్రికకు పంపిన వార్తలోవుంది.

ఈ ఉద్యోగులు ఇంత బాహాటంగా చెబుతున్న ఈ రకంవార్తలను పట్టి పాకిస్తాన్ ప్రచారంగా కొట్టివేసేందుకు వీలులేదని ఢిల్లీ పరిశీలకులు అంటున్నారు. సమితిమీద, సమితి తీరుమధ్యవర్తులమీద ఒత్తిడి తీసుకురావడానికి పాకిస్తాన్ ఎప్పుడూ ఇటువంటి ప్రచారం చేయడం మామూలయిపోయింది. అయితే, ఇప్పుడు పాకిస్తాన్‌లో నజీముద్దీన్ ప్రభుత్వం ఆర్థికమైన ఇబ్బందులకు రాజకీయమైన చిక్కులకు లోనవుతున్నందువల్ల ప్రజల దృష్టిని ఇంకోవైపుకు మరల్చడానికి ఇట్టి పనికి ఒడిగడితే, అందులో ఆశ్చర్యపడవలసిన అవసరం ఏమీలేదని ఈ పరిశీలకులు అంటున్నారు.

ఇక ఈ దండయాత్రను నచ్చగొట్టడం లేకను సాధ్యమైతే పాకిస్తాన్ దీనిని ఎట్లా ప్రారంభం చేస్తుందో గూడా నెద్దని చెబిత్సకు ఈ వర్గా ...

... లలో కారణం కావచ్చు లేదు 1947 లో ప్రారంభించినట్లే ఇప్పుడూ ...

"... ఎట్లా వున్నా" ఎందుకైనా జాగ్రత్త పడటం మంచిదని భారతప్రభుత్వం పరిస్థితినంతా జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. కాశ్మీర్‌మీద ఎట్టి దండయాత్ర జరిగినా, అది తనమీద జరిగినట్లే భావించగలనని ఇండియా ప్రభుత్వం పలుసార్లు పాకిస్తానుకు చెప్పివుంది.

బెంగాల్ - బీహార్ సరిహద్దు తగాదా

కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి ప. బెంగాల్ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 31: ఆర్థిక వ్యావహారిక సాంస్కృతిక కారణాల్ని టినీ సావధానంగా పరిశీలించి, బెంగాలు-బీహారు సరిహద్దును సవరించిన పశ్చిమ బెంగాలు భాషావర్గ తీర్మానాన్ని వీలైనంత త్వరలోనే అమలు జరపవలసిందిగా పశ్చిమ బెంగాలు ప్రదేశ్ కాంగ్రెసు నేడు భారత ప్రభుత్వానికీ అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గానికీ ఒక విన్నపం చేసుకున్నది. పశ్చిమ బెంగాలు వాంఛలు అతిరాలా న్యాయబద్ధమైనవనీ, కోట్లాది కోరికలను తిలపించేని ఎంత మాత్రమూ కావనీ ప్రదేశ్ కాంగ్రెసు ఒక తీర్మానంలో తెలియజేసింది. ఈ విషయాన్ని నిష్పక్షపాత బుద్ధితో చూచి సత్వరం చెయ్యవలసిందిగా బీహారు నాయకులను కోరింది.

వియన్నానుంచి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బెంగాలు - బీహారు సరిహద్దు విషయమై సమరింపులకు ఒత్తిడి పెడుతూ బీహారీలలో కలిపోని మనస్తాపాలు రేల్చి పెట్టవద్దని ప్రస్తుతం వియన్నాలో చికిత్స పొందుతున్న పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డాక్టరు బి. సి. రాయిగారు కాంగ్రెసు వారులందరికీ సలహాయిస్తూ జాబు వ్రాసినట్లు తెలుస్తున్నది. ఈ విషయం స్నేహవిచక్షణతో కూడిన వాతావరణంలో పరస్పరమూ కలిసి సంప్రతించుకొని పరిష్కరించుకోదగునని ఆయన తన అభిప్రాయాన్ని ఒకానొక కాంగ్రెసు నాయకునికి వ్రాసిన జాబులో వివరించినట్లు కూడా తెలియవచ్చింది.

తూర్పు యూరప్ రాజ్యాలతో వర్తకం

బ్రిటిష్ కార్మికసంఘాల సూచన

మార్గేట్, ఆగస్టు 31: ... తూర్పు పశ్చిమ రాజ్యాల మధ్య వర్తక వాణిజ్యాల అభివృద్ధికిగాను బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కొన్ని ప్రతిపాదనలు చేస్తున్నది. వీటినిగూర్చి రేపు ఈ కాంగ్రెసు వార్షిక సమావేశంలో చర్చలు జరుగుతాయి.

ఒక్క తూర్పు యూరోపులోనే గాక రష్యా, చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలతో గూడా బ్రిటన్ వర్తక వాణిజ్యాలను అభివృద్ధి చేసుకోవాలని వీరు కోరగలరని తెలుస్తున్నది.

మలయా విద్రోహులకు ఆహార సప్లయిల బంద్

కమ్యూనిస్టులను లొంగదీయడానికి ప్రభుత్వ పథకం

సింగపూర్, ఆగస్టు 31: మలయాలో నేడిక్ సెంచి అనే గ్రామాన్ని రాజధాని సెరెంబాన్‌ను అంతా ప్రభుత్వం దిగ్బంధనంలో పెట్టివేసింది. అంటే అప్రాంతం లోని విద్రోహజనానికి తిండితిప్పలు అందకుండా చూడటానికిగాను నగరంనుంచి పోయే పక్కమైన సరఫరాలమీద నిషేధాలు విధించింది.

నేటాలుకు సత్యాగ్రహ ఉద్యమ విస్తరణ

రైల్వేలో జాతివిచక్షణనిబంధనల ఉల్లంఘనకు 21 మంది అరెస్టు

డర్బన్ ఆగస్టు 31: అక్రమ, అన్యాయ చట్టాలను ఉల్లంఘించే ఉద్యమాన్ని దక్షిణాఫ్రికా ప్రతిఘటన సంస్థలు నేడు నేటాలుకు విస్తరింపచేశాయి. పిర్బన్ బెరియా రైల్వే స్టేషనులో, జాతి విచక్షణ నిబంధనలను ఉల్లంఘించి 21 రు అరెస్టయినారు. వీరిలో 10 మంది భారతీయులు. తక్కినవారు ఆఫ్రికనులు అరెస్టయినవారిలో నేటాల్ భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జె. ఎన్. నాయకరు, ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి ... ఉన్నారు. వేయి మంది ప్రేక్షకులు ...

తూ॥ యూరప్ దేశాల సైనిక ఒడంబడిక

జర్మన్ పత్రిక కథనం

బెర్లిన్, ఆగస్టు 31: ... పోలండు, తూర్పు జర్మనీలు ఒక సైనిక సమావేశాన్ని చేసుకోనున్నట్లు 'టెలిగ్రాఫ్' అనే పత్రిక వ్రాస్తున్నది. ...

"తెలంగాణా మార్గాన్ని అనుసరించాలనే వారివల్లో పడవద్దు"

పంజాబు రైతులకు డా॥ కట్జూ తీవ్ర హెచ్చరిక

పాటియాలా, ఆగస్టు 31: ...

ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంట్లవిషయంలో షరతు

న్యూఢిల్లీ, ఆగస్టు 31: ప్రైవేటు పాఠశాలలకూ, విద్యాసంస్థలకూ సహాయగ్రాంట్లు ఇచ్చే విషయంలో ఉపాధ్యాయులకు ప్రభుత్వంవారి జీతం స్కేళ్లు, లేదా వాటికి అందాజుగా దీటైనవిగా ఆమోదింపబడిన స్కేళ్లు ఇవ్వడం ఒక షరతుగా పరిగణింపబడునని కేంద్ర విద్యామంత్రివర్గం ఇప్పుడే జారీచేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫారసు చేసింది.

[1 వ పేజీ తరువాయి]

గంటల పంచాంగం

నందన సంవత్సర భాద్రపద శు॥ త్రయోదశి 1952 సం॥ సెప్టంబరు 2 మంగళవారం మం॥ త్రయోదశి సా 4-3 త్రి సా 5-4 వ్యర్జ్యం రా 8-36 ల 10-1 కు.

॥ చతుర్దశి సెప్టంబరు 3 బుధవారం ఎ॥ చతుర్దశి తు 12-28 ధని ప 2-17 వర్జ్యం రా 8-38 ల 10-6 కు.

ఆంధ్రపత్రిక

ఒకరిచేయిని మొదరించిన నరవర యుధిష్ఠిరు తన మనంబున తగిన దా వాఘలకు వదిపేయుటకై నరాయణను నరవరధర్మపథమునం కెల్లెన్.(మహాభారతము)

నందన సం॥ భాద్రపద శు॥ త్రయోదశి

మంగళవారం

పర్షియా నిరాకరణ

పర్షియా నూనె సమస్యను పరిష్కరించడానికి బ్రిటన్ - అమెరికాలు చేసిన ప్రయత్నాలు ... అమెరికాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ సమస్య పరిష్కారం కాదని ట్రూమన్, చర్చిల్ ప్రభృతులు ఇప్పటికే గ్రహించి యుండవలసింది. బ్రిటన్ కేవలం ప్రతిష్ఠకోసం పెనుగులాడక పోతే ఆగస్టు 7 న పర్షియా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలు ఆధారంగా రాయబారాలను తిరిగి ప్రారంభించడానికి ఏ విధమైన ప్రతిబంధకాలూ లేవు.

పర్షియా ప్రభుత్వానికి నూనె పరిశ్రమను జాతీయం చేసే హక్కు, అధికారం వున్నట్లు బ్రిటిష్ ప్రభుత్వం కూడా దాదాపు అంగీకరించింది. పరిహారం విషయంలో హేగ్‌కోర్టు అభిప్రాయాన్ని తెలుసుకోవాలని ట్రూమన్, చర్చిల్ సూచించారు. పరిహారం సమస్యను ముందు ఉభయ దేశాల ప్రతినిధులు పరిశీలించుకొని సమాధానపడడానికి ప్రయత్నించాలనీ, ఆ ప్రయత్నం విఫలమైనప్పుడు పర్షియా న్యాయస్థానాల తీర్పును ... జాతీయ న్యాయస్థానం అంగీకరించింది. కనుక పర్షియా ఇప్పుడు పరిహారం మొత్తం నిర్ణయించే విషయంలో తిరిగి హేగ్‌కోర్టు తీర్పును కోరడం అసంభవం. బ్రిటన్, అమెరికాలు ఎప్పటికి కష్టం డు. ఏవో కొత్త ప్రతిపాదనలను చేయడం కంటే ఈ పరిహారం చెల్లింపు సమస్యను నూతన దృక్పథంతో పరిశీలించి పరిష్కారానికి పూనుకుంటే అన్ని చిక్కులూ సులభంగా తొలగిపోగలవు. ఈ తగాదా పరిష్కారానికి కావలసింది నూతన దృక్పథం గాని నూతన ప్రతిపాదనలు కాదు.

గ్రహం ప్రయత్నం తప్ప ఇంతవరకూ ఫలితం ఏమీ లేదు

కాశ్మీర్‌పై జనీవా సంప్రతింపులలో ద్వితీయ ఘట్టం ప్రారంభం

జెనీవా, ఆగస్టు 31: కాశ్మీర్‌ను గూర్చి జెనీవాలో జరుగుతున్న సమాలోచనలు ఈ వారంలో రహస్యంగా సాగగలవని, పి. టి. ఐ. విలేఖరి సూచిస్తున్నాడు.

అయితే మంగళవారం ఈ సమాలోచనలు విడివిడిగానే జరుగుతాయో, లేక సమిష్టి సమాలోచనలు ప్రారంభమౌతాయో చూడవలసివున్నదనిగూడా ఈ విలేఖరి అంటున్నాడు.

"కమ్యూనిస్టులంటే భయం పోయింది"

హైద్రాబాద్ గ్రామాలస్థితిపై మంత్రి చెన్నారెడ్డిగారి అభిప్రాయం

హైదరాబాదు, ఆగస్టు 30: గ్రామీణ ప్రజలలో ధైర్యస్థైర్యాలు క్రమేణా బాగా పొడుకొంటున్న సంగతి తెలంగాణాలో పర్యటనలో తనకు విస్పష్టమైనట్లు హైదరాబాదు సరఫరాలమంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డిగారు ఇవాళ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఉద్ఘాటించారు.

"ఇదివరకల్లా కమ్యూనిస్టులంటే నే జూపల్లి తిరిగిపోయి, వారు తమ ఊళ్లకు వచ్చినప్పుడల్లా, ఇష్టమున్నా లేకపోయినా తిండి పెట్టవలసివచ్చిన గ్రామప్రజలు ఇప్పుడు తిండి పెట్టక పోవడం సరిగదా, మీ ఊసే మాకు వద్దుపొమ్మని బాహాటంగా చెప్పివేస్తున్నారు. ఒంటిగాసైనాసరే, జట్టుగాసైనాసరే గ్రామాలకు వెళ్లడానికి కమ్యూనిస్టులు జంకుతున్నారు. కమ్యూనిస్టు నాయకులు తమ సొంత ఊళ్లకు వెళ్లడానికికూడా పోలీసురక్షణ కోరుతున్నారు" అని రెడ్డిగారు చెప్పారు.

భువనగిరిలో ఉపఎన్నికల పోలింగు

వెనుకటిఉత్సాహం లేకపోయినా సర్వత్రా ప్రశాంతి

హైదరాబాదు, ఆగస్టు 31: ప్రజాశక్తుల కూడ సన్నిహితుడైన రావి నారాయణరెడ్డిగారి (పి. డి. యఫ్.) రాజీనామాతో ఖాళీపడిన శాసనసభ స్థానానికి ...

8 నెలలకిందటి సాధారణ ఎన్నికల నాటి పరిస్థితినిబట్టిచూస్తే నేటి పోలింగు చాలా మందకొడిగా కనిపించింది. ఆనాడు నూటికి 60 మంది చొప్పున వోట్లు వేశారు. అయినా, నేటి పోలింగు కచ్చితంగానూ, ఖరారుగానూ, సకాలంలోనూ జరిగింది. పోటీ మంచి పోటీ, కాని, ప్రజలు ఈసారి ఏమంత ఉత్సాహం చూపలేదు.

రావి నారాయణరెడ్డిగారి స్వగ్రామమైన బొలంపల్లిలో ఒక్క చోట మాత్రం వోట్లు కొంచెం ఎక్కువగా పడ్డాయి. అయినా, వెనుకటి అంకెను బట్టి చూస్తే అదికూడ తక్కువే. ఆసారి నూటికి నూరువోట్లు పడితే ఈసారి నూటికి యాభైకి కొద్దిపైగా పడ్డాయి.

ఈ భువనగిరి స్థానానికి పోటీ చేస్తున్న ముగ్గురి పేర్లివి: జె. యం. పరీఫ్ (పి. డి. యఫ్.), రామలింగం (కాం), కుంటి జగన్నాథం (సోష) గారు.

ఫ్రెంచి ఇండియా సమస్యా పరిష్కారం

ప్రధానమంత్రికి జాతీయ నాయకుల విజ్ఞప్తి

కడలూరు, ఆగస్టు 31: పుదుచ్చేరి విలీనీకరణ సంఘ అధ్యక్షుడైన సెలని నాయకర్ గారిమీద ఇటీవల జరిగిన హత్యాప్రయత్నాన్ని ప్రధానమంత్రి దృష్టికి తెస్తూనా, ఫ్రెంచి ఇండియా సమస్యను త్వరలో పరిష్కరించడానికి తీవ్రప్రయత్నాలు జరపవలసిందిగా ఆయనను అర్థిస్తూనూ పుదుచ్చేరిలోని జాతీయ సంస్థలు ప్రధానమంత్రికి ఈ వేళ సంయుక్తంగా ఒక తంతివార్త పంపాయి. ఫ్రెంచి వలసలలో జాతీయోద్యమాన్ని భగ్నంచేయడానికి అధికారులు సకలవిధాల ప్రయత్నించాలో అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారని, కూడా వారు ఆరోపణ చేశారు. జాతీయ నాయకులు విన్న సమావేశమై సెలని నాయకర్ గారిమీద జరిగిన హత్యాప్రయత్నాన్ని గర్హిస్తూ తీర్మానం చేశారు. ఇలాగే పుదుచ్చేరి న్యాయవాది సంఘం కూడా ఒక తీర్మానం చేసింది.

పుదుచ్చేరీ, కరైకల్ లలోని జాతీయ నాయకులను బెదిరిస్తూ, చంపుతామనీ, బెదిరిస్తూ కొన్ని గోజులుగా ఆకాశరామన్న ఉత్తరాలు వస్తున్నాయి. ఫ్రెంచి ఇండియా ప్రభుత్వపు గూఢచారులూ, గూండాలు జాతీయ నాయకులను పంపించి హింసిస్తున్నారు. ప్రజలకు వీధిలో అడుగుపెట్టటం అంటేనే హడలుగా వుంది.

సెలని నాయకర్ గారిమీద తుపాకులు కాల్చిన గూండాలు అదిరోజు ఉంకా కొంతమంది ఇతర జాతీయ నాయకుల ఇంట్లకు కూడా వెళ్లి తలుపులు తట్టారనీ, కాని తలుపులు తెరవకుండా వారు లోపలే కూర్చున్నందువల్ల వారికి ప్రమాదం తప్పిందనీ తెలుస్తున్నది.

"విమోచనం" పత్రిక అమ్మకటం మానివేయకపోతే చేతులు నరుకుతామని బెదిరిస్తూ కరైకల్‌లోని యువ కాంగ్రెసు ఉపాధ్యక్షునికి యింకా కొందరు జాతీయవాదులకు ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చాయి.

కాంగ్రెస్ నాయకుల కర్తవ్యం

పండిట్ నెహ్రూ ఆదేశం

సిమ్లా, ఆగస్టు 31: కాంగ్రెసులో నాయకత్వంలో వున్నవారిని, అధికార పదవులను వహించివున్న వారిని దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి, ఆరోగ్యవంతం చేయడానికి, పటిష్ఠం చేయడానికి కృషి చేయవలసిందిగా భారత ప్రధాని నెహ్రూ ఆదేశించారు.

ఈ ఆదేశం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన ఒక ఉత్తరంలో వుంది. ప్రజాసేవ చేయడమే, ప్రజల హక్కు, ముఖ్యమంత్రుల బాధ్యత అని, అట్లాగే తక్కిన మంత్రులుకూడా అల్పసంఖ్యాక వర్గాలవారిని ఆనాదరంగా చూడరాదని, ఎన్నికల్లో తమ్ము ప్రతిఘటించిన వారినికూడా మర్యాదగా చూడాలని ఈ ఉత్తరంలో నెహ్రూ స్పష్టం చేశారు.

పరిపాలన బాగుగాను, నిష్పాక్షికంగాను వుండాలనికూడా నెహ్రూ ఈ వుత్తరంలో రాష్ట్ర ముఖ్యమంత్రులకు సలహా ఇచ్చారు. పరిపాలన విషయంలో కాంగ్రెస్ ప్రణాళికను అమలు జరపడమే ఆశయమైనప్పటికీ, దీన్ని అమలు జరపడంలో అన్ని వర్గాలవారి ఎడల తటస్థమైన వ్యవహరిస్తున్నట్లుగా, దాన్ని అమలు జరపవలసి వున్నదనికూడా ఆయన సూచించారు.

కృపలానీ ప్రకటన

(2 వ పేజి చూడుడు)

భావం వున్నప్పుడే, లేదా రాజ్యాధిపతి కాంగ్రెసు అధిపతి ఒక్కరుగా వున్నప్పుడే కాంగ్రెసు ప్రభుత్వంగా సరిగా వ్యవహరించ గలుగుతాయి ... అన్యమార్గం లేదనీ కాంగ్రెసునుంచి రాజీనామా ఇచ్చినప్పుడు నేను చెప్పాను. బి.పి.సి.సి.తప్ప దేశంలోని అన్ని రాష్ట్రీయ కాంగ్రెసు సంస్థలూ కాంగ్రెసు మంత్రివర్గాలకు లోబడిపోయాయి. లోబడిపోయిన స్థితిలో కాంగ్రెసు సంస్థలు ప్రవర్తిస్తున్నవి." ...

మద్రాసు వర్గాల అభిప్రాయం

మదరాసు, ఆగస్టు 31: ప్రజాసోషలిస్టుపార్టీ విలీనీకరణతో మదరాసు అసెంబ్లీలోని యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్ భవిష్యత్ గూర్చి ఊహాగానం ప్రారంభమైంది. ఇంతవరకు అసెంబ్లీలో సోషలిస్టులు విడిగ ఒక వర్గంగ వుంటున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన యు. డి. ఎఫ్. లో కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ కమ్యూనిస్టులు ప్రధానంగ వున్నారు.

ప్రజాపార్టీ సభ్యులు యు. డి. ఎఫ్. నుండి చీలిపోయి సోషలిస్టులతో కలిసి వర్గంగ ఏర్పడుతారా లేక సోషలిస్టులువచ్చి యు. డి. ఎఫ్.లో చేరుతారా అనే ప్రశ్న ఒకటి ఉదయించింది.

సోషలిస్టులనుకూడ ఫ్రంటులోకి తీసుకొనివచ్చి కాంగ్రెసుకు బలమైన ప్రతిపక్షము ఏర్పాటు చేయబడుతుందని స్థానిక ప్రజా పార్టీ నాయకులు అంటున్నారు. ఫ్రంటును విచ్ఛిన్నం కాకుండా చూడాలని కమ్యూనిస్టులు ఆదుర్దాగ వున్నారు.

సోషలిస్టులు విడిగ వుంటూవచ్చినా వివిధ సమస్యలపైన అవసరం వచ్చినప్పుడు ప్రతిపక్షంతో నే ఓటు చేశారు.

ఈ ఐక్యసంఘటన సుసంఘటితం చేయటకు తీసుకోవలసిన చర్యలు గురించి ఫ్రంటు నాయకులు త్వరలో నే సంప్రదింపులు జరుపనున్నారని తెలుస్తున్నది. అక్టోబరులో అసెంబ్లీ సమావేశమయ్యే నాటికి ఫ్రంటు భవిష్యత్ స్వరూపం ఎల్లా వుంటేది తేలగలదు.

ప్రజా సోషలిస్టుపార్టీ విలీనీకరణవల్ల రాష్ట్ర అసెంబ్లీలోని ఫ్రంటు స్వరూపంలో ఏవిధి మార్పు వుండదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి ... ఇవ్వాళ పి. టి. ఐ. విలేఖరితో అన్నారు.

కొరియా విభజనను స్థిరపరచే యుద్ధవిరమణ సాధన

సమితిరాజ్యాలనేకం ప్రముఖంగావున్నట్లు కార్యదర్శి లీ సూచన

యునైటెడ్ నేషన్స్, సెప్టెంబరు 1: కొరియాలో ఎవరి చేతుల్లోవున్న ప్రాంతాలు వారి చేతుల్లో వున్న విధంగా ఒక యుద్ధ విరమణ సమాధానాన్ని వ్రాసుకుంటే సమితిలో ఏకమైన రాజ్యాలు అట్టి సమాధానాన్ని బలపరచగలవన్న భావాన్ని సమితి కార్యదర్శి సర్వసభ్య సమావేశానికి సమర్పించడానికిగాను సిద్ధంచేసిన వార్షిక నివేదికలో వివరం చేశారు.

కొరియా యుద్ధగతి

టోక్యో, ఆగస్టు 31: జరిగినవారం అంతా సమితి విమానాలు ఉత్తర కొరియాలో సైనిక స్థావరాలపైన అవిరళమైన దాడులను జరపడానికి ముఖ్యంగా మూడు ఆశయాలు వున్నట్లు ఇక్కటి అమెరికన్ వర్గాలవారు పేర్కొంటున్నారు.

ఆ ఆశయాలు ఇవి: (1) పాన్‌ముజాన్ సమాలోచనలు సాగగా కమ్యూనిస్టులు తమ బలాలను పెంపొందించుకోకుండా చూడటం. (2) మాస్కోలో అతిరహస్యంగా చైనా-రష్యాల మధ్య జరుగుతున్న సమాలోచనల పైఖరిమీద ఒక ముద్రను వేయడం. (3) కమ్యూనిస్టులను అంటిపెట్టుకు వుండటంవల్ల ఏమీ లాభంలేదని ఉత్తర కొరియా ప్రజలకు తెలిసేట్లు చేయడం.

ఆగస్టు 28 వ తేదీన గల్లంతులకు ఫలితంగా 12 మంది కమ్యూనిస్టు యుద్ధఖైదీలు గాయపడినట్లు నేడు అధికారికంగా ప్రకటితమైంది. అయితే వీరిలో ఎవ్వరికీ బలమైన దెబ్బలు తగల్లేదు. ఇది ఇట్లా వుండగా ప్యోంగ్యాంగ్ మీద సమితి విమానాల దాడి సందర్భంలో ఒక యుద్ధఖైదీల శిబిరం మీద బాంబులుపడి అగ్గుడు సమితి తాలూకు యుద్ధఖైదీలు మరణించినట్లు, 28 మంది గాయపడినట్లు, ఈ గాయపడిన వారిలో 16 మంది ప్రమాదకరంగా వున్నట్లు ఆరోపణలు చేస్తూ కమ్యూనిస్టులు సమితి ప్రతినిధికి ఒక ఉత్తరం వ్రాశారు.

కొరియాలో 1000 మంది రిజర్వు పోలీసులు అమెరికావారి ఆధిపత్యంలో పనిచేస్తున్నట్లు ఉత్తర కొరియా వార్తాసంస్థ ప్రచారంలోకి తెచ్చిన ఒక వార్తను మాస్కో రేడియో ప్రసారం చేసింది.

కాంగ్రెస్ వాదుల పదవీ వ్యామోహం

పురుషోత్తమదాస్ టాండన్ అనుచిత వివరణ

మదరాసు ధరలు

మదరాసు, సెప్టంబరు 1:

బంగారు-వెండి వెటమ్యాపార్లు 1 గంటకు ...

పెదనరుకు	రు.	157-0-0
"కదిరి"	రు.	160-0-0
ఎం. ఎస్. (బ్రాండ్ నల్లా)	రు	29-0-0
ఎ. ఎస్. ఆర్. బ్రాండు	రు	29-0-9
ఎస్.	..	రు	28-12-9
ఎ.	..	రు	28-12-9

అముదం

500 పౌనులు గల బారువ ఒకటికి		
నిరుపత్తూర్	రు	370 0 0
వనసారాపుపేట		స లికోడు

వంచదార

పుగలూర్	రు	88-3-5
సామల్‌కోట	రు	89-4-0
ప్యారి	రు.	87-3 10
కిర్లంపూడి	రు	89-0-0

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(పల్లయిదారు సుబ్బా బుచ్చయ్య గారి వంకటేశం.)

హైద్రాబాద్, సెప్టంబరు 1:

బంగారం తు. 1-కి	106-0-0
వెండి 100 తు.	185-0-0
పసుపు పల్లా	40-60
పెసలు	60-0-0-61-11-0
కందులు	54-0-0, 58-0-0
మినుములు	63-0-0-67-0-0
లంకలు	66-0-0-86-8-0
ఉలవలు	69-0 0
కందిపప్పు పెద్దది	77-78
కందిపప్పు చిన్నది	72-0-0
పెసరపప్పు	84-0 0
మినప పప్పు	90-32
వేరుశనగపప్పు	78-0. 0-88-8-0
అముదాలు	78-0-0
చింతపండు	62-70-0-0
మిర్చి	65-0-0, 115-0-0
కుసుములు	51-0-0 55-0-0
ధనియాలు	12-0-0-12-8-0
ఆవాలు	12-8-0-13-0-0
ఉల్లిగడ్డలు	21-8-0 25-0-0
నువ్వులు	88-108-0-0

శనగపంట అంచనా

మదరాసు, ఆగస్టు 31: 1951 52 సంవత్సరంలో రాష్ట్రంలో పండిన శనగ పంటను గురించిన రిపోర్టును ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంవత్సరంలో రమారమి 117,500 ఎకరాలమీద ఈ పంట పండింది క్రితం సంవత్సరంలో ఈ పంటవేసిన భూమి 120,100 ఎకరాలు, అంటే, ఈ సంవత్సరం 100 కి 2.2 ఎకరాలు తగ్గింది విత్తనాలు వేసే కాలంలో వర్షాలు పడకపోవడమే ఈ తగ్గుదలకు కారణం.

చెంగల్పట్టు, చిత్తూరు, తంజావూరు, మలబారు, దక్షిణ కన్నడ, నీలగిరి జిల్లాల్లో ఈ పంట వేయడం జరగలేదు. పశ్చిమ గోదావరి, ..., కోయంబత్తూరు జిల్లాల్లో ఈ పంట భూమి హెచ్చింది. తూర్పు గోదావరి, దక్షిణ ఆర్కాటు, ఉత్తర ఆర్కాటు, ...

పర్షియా వ్యవహారంలో బ్రిటన్‌కు అమెరికా తోడ్పాటు

రెండు ప్రభుత్వాలూ కలసి ఒకే విధానం అనుసరించడానికి నిర్ణయం

లండన్, ఆగస్టు 31: పర్షియా నూనె తగాదా విషయమైన పరిష్కారం నిమిత్తం ఆదేశం ప్రభుత్వం తెలిపే షరతులను పురస్కరించుకొని వ్యవహరించడంలో బ్రిటన్ అమెరికాలు ఒక యునైటెడ్ ఫ్రంటు పద్ధతిలో వ్యవహరించ గలవని తెలుస్తున్నది.

బీహారులో రాజకీయ బాధితులకు సహాయం

హెచ్చుతగ్గులు లేనట్లు పోనసుకు నిరాకరణ

పశుగణాభివృద్ధికి హైదరాబాదు కృషి

కాంగ్రెస్ నిబంధనావళి సవరణ

మైసూరు ముఖ్యమంత్రి అభిప్రాయ భేదం

ధారాపాత్రా: కర్ణాలు అభిప్రాయం

డాక్టర్ రావాసుల్లా ...

గ్రంథాలయ ప్రస్థాన విద్యాశాఖ వైర క్షరు ఆధిపత్యంనుంచి విడదీయాలి

ప్రత్యేక శాఖాధిపతి హోదాతో ఒకరిని నియమించాలని పటమట మహాసభ తీర్మానం

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘానికి అన్నివిధాలా ప్రభుత్వం సహాయపడాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 31: ఆంధ్ర దేశంలో లోకల్ లైబ్రరీ అధారిటీల అధ్యక్షుల, మండల గ్రంథాలయ సంఘముల కార్యదర్శుల సమావేశము నిన్న పటమటలోని సర్వోదయ భవనంలో శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారి అధ్యక్షతను జరిగినది. 1952వ సంవత్సరం డిసెంబరు నెలలో రాష్ట్ర గ్రంథాలయ కమిటీ, లోకల్ లైబ్రరీ అధారిటీల సభ్యులకు ఒక 'సెమినారు'ను (గ్రంథాలయోద్యమ నిర్వహణకు సంబంధించిన పరిశోధనా శిక్షణలసభ) ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి సూచన చేశారు. అట్టి సెమినారు వలన పౌర గ్రంథాలయ చట్టం అమలువిషయాన్ని గూర్చి సమగ్రంగా చర్చించి, అక్కడక్కడి అనుభవాలలో ఒక సమగ్ర పథకం తయారుచేయుటకు వీలుకలుగుతుందని గూడా సూచించారు.

పౌర గ్రంథాలయ చట్టం అమలుజరుపుటలో నున్న యిబ్బందులను తొలగించుటకు త్వరలో చట్టాన్ని సవరించాలని కోరుతూ తీర్మానించారు.

చర్యలు తీసుకొనవలయుననీ, మద్రాసు పౌర గ్రంథాలయ చట్టములోని 19 (iii) సెక్షనును వెంటనే అమలుపరచవలయుననీ, ప్రచురణల లిస్టులను సంవత్సరమునకు నాలుగుసార్లు ...

... జిల్లా గ్రంథాలయ సంఘము పనిచేయుచున్నచోట ఆ సంఘసభ్యులలో నొకరిని లోకల్ లైబ్రరీ అధారిటీ సభ్యునిగా నామినేటు చేయాలనీ, గ్రంథాలయాల నిర్వహణలో ...

రొంపేరు భూముల సాగు

పబ్లిక్ వర్క్సు ఇంజనీరుకు విన్నపము

గుంటూరు, ఆగస్టు 31: రొంపేరు ఇరిగేషన్ డెవలప్‌మెంటు కమిటీ తరఫున శ్రీయుతులు ప్రగడ కోటయ్య, అక్కల కోటయ్యగార్లు నెన్న 27వ తేదీ సాయంకాలం, పబ్లిక్ వర్క్సు ఇంజనీరు డేవిడ్ గారిని కలుసుకొని, రొంపేరు ముంపుకాల్వకు ఇరువైపుల కల దాదాపు 18 వేల ఎకరాల భూమిని పల్లపుసాగులోకి తెచ్చుటకు అవసరమైన నీటిని సరఫరా ఏర్పాట్లు చేయాలని కోరారు.

రొంపేరుకు పడమటిభాగాన దక్షిణము నుండి ఉత్తరానికి ప్రవహిస్తున్న కొమ్మమూరు కాలవనుండి పంట కాల్వలను రొంపేరు పడమరకట్టవరకు తీసుకొనివచ్చినట్లయితే దాదాపు 10 వేల ఎకరములు పల్లపుసాగు కాగలదని ... కొమ్మమూరు కాలవ నుంచి తీయబడిన వాడవానె లును పేరాల గ్రామంవరకు పొడిగించి సైఫన్ ద్వారా రొంపేరు కాల్వ ... తీసుకొనివచ్చి చినగంజాంవరకు కాలువ ...

... ఉనను ద్రవ్యసంద్వారా గాని సాధ్యపడి గలదు ... భూము లను పంపింగ్ విధానము ద్వారానైనా సాగు చేయుటకు వీలుపడని యీ సమస్యను పరిశీలించుటకు సెప్టెంబరు 10వ తేదిన చీరాలకువస్తానన్నారు.

హత్య: నగల అపహరణ

ప్రొద్దుటూరులో విషాద సంఘటన

(స్వకీయ విలేఖరి)

ప్రొద్దుటూరు, ఆగస్టు 30: ఈవూరి పప్పుల బజారులో జైనాని కొంపయ్య (వస్త్ర వ్యాపారస్థుడు) కుమార్తె గంగా లక్ష్మమ్మను నిన్న రాత్రి 9 గంటలలోగా యెవరో దుండగీడులు హత్యచేసి, ఆమె మెడలో నున్న బంగారు గొలుసు, ఒక చెవిదుద్దు ఎత్తుకొని పోయారు.

మదరాసు కార్పొరేషను ఎన్నికలు

అడయారులో పోటీలేక శ్రీ జానకిరామ్ చెట్టి ఎన్నిక

మదరాసు, సెప్టెంబరు 1: మదరాసు కార్పొరేషను ఎన్నికల సందర్భములో దాఖలు చేసిన నామినేషన్లలో అనగా 44 డివిజనులకు గల నామినేషను పత్రాలు వేసిన శ్రీ యం. యస్. సుందరరామానుజం, శ్రీ ఎ. రాజమన్నార్ గార్లు పోటీనుండి యీనాడు ఉపసంహరించుకొన్నారు. ఆ డివిజనులో శ్రీ జి. జానకిరామ చెట్టి గారొక్కరే మిగిలియున్నందున వారు పోటీ లేక ఎన్నుకోబడినట్లు ప్రకటింపబడినది.

...

24వ డివిజనులో శ్రీ యం. నామోదరం నాయుడు, శ్రీ రాజా బాదర్ మొదల్యారు నామినేషను పత్రాలను ఉపసంహరించుకొన్నారు. ఈ డివిజనులో 4 గురు మిగిలి యున్నారు.

నామినేషన్ల ఉపసంహరణకు రేపు 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు గడువు ఉన్నది.

సైగాన్‌లో పెట్రోలు గిడ్డంగి దగ్ధం

సైగాన్, ఆగస్టు 31: సైగాన్‌లో సైన్యం తాలూకు పెట్రోలు గిడ్డంగులు నిప్పు అంటుకొని, మండుతూ వుండగా, అగ్నిమాపక దళాలవారు వచ్చి ఆ మంటలను అదుపులోకి తెచ్చారు.

ఈ గిడ్డంగులకు వియట్‌మిన్ విధ్వంసకులు నిప్పుపెట్టి వుంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదంవల్ల 154000 గాలన్ల పెట్రోలు నాశనమై పోయినట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు ఈ ప్రమాద కారణాలను గూర్చి విచారణ జరుగుతున్నది.

సంపాదకునకు లేఖలు

రెంటుకంట్రోలు ఆర్డరు ఉండితీరాలి!

అయ్యా, 'ఆంధ్రపత్రిక'లో ఇటీవల కనుపర్తి వరలక్ష్మమ్మగారు, రెంటు కంట్రోలు ఆర్డరు తీసివేయాలని, దాని వల్ల యింటి యజమానులకు అనేక యిబ్బందులు కలుగుతున్నాయని అనేక ఉదాహరణలతో దీర్ఘమయిన వ్యాసం వ్రాశారు. ఆ వ్యాసం చదువుతుంటే, పూర్తిగా ఒక పక్షాన్ని సమర్థిస్తూ వ్రాసినట్లు వుందిగాని న్యాయదృష్టితో కూడి ఎవరూ ఆలోచించి వ్రాసినట్లులేదు. పల్లెలలో యిళ్లు అద్దెలు ఎక్కువగా వున్నాయో గాని, పట్నాలలో యిళ్లు అద్దెలకిచ్చే యజమానుల ...

... వుంటామని అగ్రిమెంటు వ్రాయాలి. ఖర్మంకాలి యీమధ్యలో యిల్లు ఖాళీ చేయవలసివస్తే యిచ్చిన అడ్వాన్సుకు తిరిగిరావు కాలు యివ్వాలిసిందే. యిచ్చిన అడ్వాన్సులకుగాని, నెలనెలా యిచ్చే అద్దెలకుగాని రసీదులు యివ్వరు. ఎందుకివ్వరని అడుగుతే "అలవాట్లులేవనో - యింట్లో చేరేముందు చెప్పాంగదా రసీదులు యివ్వమని" అని అంటారు.

ఇది యిలా వుండగా కొత్త పెద్ద యిల్లు వుంటే, అయిదుఆరు వాటాలకు అద్దె యిస్తారు. ఆ యింట్లో నీటి పంపు వున్నదంటే, ఒక్కొక్కరి వద్ద నుంచి రూపాయో, రెండు రూపాయిలో వసూలు చేస్తారు. వీధిపంపులు యింటికి దూరమయితే రేటు పెరుగుతుంది. (సామాన్యంగా గీటి పన్ను రూపాయికు మించదు) పైపెచ్చు ఆ యింటిలో లైటింగు కూడా వున్నదంటే యింకాఘోరం. ప్రతివాటాకు సబ్ మీటరు పెట్టుతారు. మీటరుకు అద్దె 0-8-0 అని వసూలుచేస్తూ ముందే చెప్పుతారు. "అయ్యా! యిప్పటికే ఎంతో కరెంటు కాలుతోంది. మేము బోలెడంత పెనాల్టీ కట్టుతున్నాము. గనుక మీరు కరెంటు వాడుకుంటే, యూనిట్ 1 టికి పెనాల్టీతో సహా 0-8-0 చొప్పున యివ్వాలి అని" నిజంగా వారు పెనాల్టీతో కట్టుతున్నా గోమాలు రేటు 0-4-0 చొప్పున కట్టు ...

చెప్పలేదు మహాప్రభో! నెలకు పది రూపాయిలని చెప్పాను. మీరు చెప్పమన్నట్లు" అంటాను, "సరేమి" నన్ను నని పన్ను నోటీసు అందిన పదిహేనో రోజున, గత ఒక సంవత్సరంనుంచీ అద్దెయివ్వక సేనీలు పెట్టుతున్నాడనీ, అతని అద్దెవిఫాదె జీవించాలనీ, స్త్రీననీ, హిందూ విడోననీ - కోర్టువారు కరుణించి, అయనని, నిలుచున్న పళంగా ఖాళీ చేయించటమేగాకుండా, బాకీవున్న అద్దె సొమ్ములతో సహా వసూలు చేసి పెట్టమని సౌత్. ఆర్. సి. సిటి ... అక్రమంగా యిస్తూవున్నట్లు రుజువు పర్చుకొని, ఆక్రమించిన కేసులోంచి, బయటపడే టప్పటికి, ...

... చిత్రమైన షరతులతో, యిళ్లు అద్దెలకిస్తున్నారు. దగా, మోసం, ద్రోహం, అవినీతి, అన్నివర్గాలలోకి ఎల్లా ప్రవేశిస్తోందో, తిలకించుకుంటే విచారమేస్తోంది. అద్దెబాకీవుంటే, అద్దెకున్నవాడి భరతం పట్టటానికి, రెంటు కంట్రోలు ఆర్డరు ఒక వజ్రాయుధము. అద్దె సక్రమంగా యిస్తూవున్నప్పటికి, "వాళ్లను ఖాళీచేయించి, ఎక్కువ అద్దెకు వీళ్లకు యిస్తాం - వీళ్లుఖాళీచేస్తే, యింకా ఎక్కువ అద్దె వస్తుంది వాళ్లకు యిస్తాం" అనే నీచ ఉద్దేశాన్ని ఏ మాత్రము భరించకూడదు.

నీతి-నియమాలు తెరచనుకకు నెట్టుచున్న యీ రోజుల్లో ప్రభుత్వము పూనుకుని, ప్రజల బాగోగుల్ని విచారించి, రెంటు కంట్రోలు ఆర్డరు యింకా టైవి ఉంచటమే అన్నివిధాలా మంచిది. రెంటుకంట్రోలు ఆర్డరులోవున్న లొసుగులు వుంటే, యింటియజమానులుతగు మార్పుచేయించుకోటరు మంచిది గాని, పూర్తిగా కంట్రోలు అర్డరు ఎత్తివేయమనటము ఎన్నటికీ మంచిది గాదు!

కొత్రపాటి వాయుగీతరావు,
విజయవాడ.

* * *

గూడూరు మున్సిపాలిటీ వార్డుల విభజన

... యీనాడు కాంగ్రెసు నుండి రాజీనామా యిచ్చారు. ... కాంగ్రెసువర్కర్సు యెదురుచూపుగా వుండే సూచనలు అవలంబించకుండా ... రాజీనామా ... అని ... గారు ప్రకటించారు.

గూడూరు: సి. సి. సుబ్బయ్య,

మైకా వర్కర్సు యూనియన్.

ఉత్తరాంధ్ర పత్రికా (శ్రీకాకుళం) సంపాదకులు శ్రీ జి. వి. రమణ మూర్తిగారు కాంగ్రెసు నుండి రాజీనామా యిచ్చారు. కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసువర్కర్సు గలముపోవంగా మాస్తూ, అతరికి సంస్థలో తావులేకుండా చేస్తున్నారని స్పష్టమవుతుంచేత, ఇక కాంగ్రెసులో ఉండలేక రాజీనామా ఇచ్చినట్లు రమణ మూర్తి గారు ప్రకటించారు.

కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితి

ప్రభుత్వ సహాయానికై జిల్లాబోర్డు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 30: కంభం, మార్కాపురం, ..., పత్తికొండ, కోయిలకుంట్ల, గిద్దలూరు తాలూకాలలో కరువు పరిస్థితులు ఏర్పడివుండున ... చౌకడిపోలు, గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ కర్నూలుజిల్లా బోర్డువారు ఈ 25న తీర్మానించారు. సమావేశానికి బి. వి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

కరువు గురించి జిల్లాబోర్డు సభ్యుడు ఎ. సుదర్శనవర్మగారు ప్రతిపాదించిన ఆ తీర్మానంలో ఈ దిగువ సహాయం కూడా కోరారు: పుల్లరి రద్దు చేయాలి. అవసరమైన రైతులకు అప్పులివ్వాలి. పాతఅప్పులకు మారటోరియం ప్రకటించాలి. మైనర్ ఇరిగేషన్ పనులు, కొత్తపనులు, ...

... చారు. పత్తికొండ తాలూకా మద్దికెర లోని బోర్డు హైస్కూలుకు కొత్తకోట వెంకటరెడ్డిగారు 6 ఎకరాల భూమి 4 గదులు కట్టించడం వాగ్దానం చేసినందున ఆస్కూలుకు వారి పేరు పెట్టడానికి నిశ్చయించారు. డోన్‌లోని ... హరిజన హాస్టలుకు రూ. 200/- మంజూరు చేశారు.

వయోజన పాఠశాలల స్థాపన

సి. రంగాపురం, చిలంచర్ల, ... కొత్తకోట, గిద్దలూరు, ... ప్రాతికోట, కోనిదాల, బండి ఆత్మకూరు, ... కల్లూరు, ఆలమూరు, రాలిపాడు, ... గాయనపల్లి, బనగానిపల్లి, పంజాపల్లి, త్రిపురాంతకం, పెదబోర్వాల ... వయోజన పాఠశాలలను ప్రారంభించ నిశ్చయించారు. జోలాపురం, ... మామిదాలపాడు, గార్లదిన్నె ... పెద్దపాడు, ... కె. నాగలాపురం, ఎ. గోనుబవాడు, జి. సింగవరం, ... అవతల తాంద్రపాడులలోని ప్రాథమిక పాఠశాలలను ప్రాతిపదిక పాఠశాలలుగా మార్చుటకు తీర్మానించారు. ఆత్మకూరు, నందికొట్కూరు, గిద్దలూరు, కంభం, ఆళ్ళగడ్డ, కోయిలకుంట్ల, యెర్రగుంటపాలెంలలో ప్రసూతికేంద్రాలు ఏర్పాటు చేయటానికి నిర్ణయించారు. ఈ కేంద్రాలకు ఆయా పంచాయతీబోర్డులు ఒకొక్కటి రూ. 500/-లు చొప్పున ఇస్తామని వాగ్దానం చేసాయట.

ప. గోదావరిజిల్లా క్షయఆస్పత్రి విరాళాలకు విజ్ఞప్తి

తణుకు, ఆగస్టు 28: నర్సాపురం సబ్‌కలెక్టరు శ్రీ సి. కృష్ణస్వామిగారు యీనెల 22 తేదీన తాలూకాలోని చౌకడిపోల వర్తకులను సమావేశపరచి తాడేపల్లిగూడెం తాలూకా ... టూరులో నిర్మింపబోయే క్షయ ఆస్పత్రికి, తలా 75 రూ.లు ఇచ్చి ... విరాళమివ్వాలని విజ్ఞప్తి చేశారు.

భారతదేశం ఆదినుంచీ శాంతినే ప్రబోధిస్తున్నది

ఆంధ్రరాష్ట్ర శాంతిసాంస్కృతిక మహాసభలో హరీంద్రనాథ ఛటోపాధ్యాయ ఉద్ఘాటన

ఏలూరు, ఆగస్టు 30: మన దేశం ఆనాటినుంచీ శాంతిని ప్రబోధిస్తూ వుంది. మన సంస్కృతి, సంప్రదాయం అన్నీ శాంతినే బోధిస్తున్నాయి. ...

సత్యంలేదు. నిజానికి నేను రష్యాలో యున్నప్పుడు ... శాంతి సాధనను ... లేదు. ...

... ప్రారంభిస్తే నేమి?

ఆంధ్రులలో నుంచి మేధావులున్నారు, నీకది పోగొడే జాతి, ఈ శాంతి సాధనోద్యమానికి మీరు సాయ కర్తవ్యం వహించి ముందంజవేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. ముఖ్యంగా ఆంధ్ర కళాకారులు తమ కళల ద్వారా ఈ ఉద్యమానికి సంపూర్ణంగా తోడ్పడాలని ప్రార్థిస్తున్నాను అన్నారు.

అంతటితో ఉదయం కార్యక్రమం పూర్తి అయింది. మధ్యాహ్నం ... సుబ్బారావు ప్రభృతులు ... శాంతి ... చలోపాధ్యాయ గీయగానం చేశారు.

కేసరి హైస్కూలు

...

జాతీయ పునర్నిర్మాణం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్బోధ

పూనా, ఆగస్టు 30: 'ప్రతివారు కష్టపడి పనిచేసినప్పుడే భారతదేశం సౌభాగ్యవంతమవుతుంది. జాతీయ పునర్నిర్మాణానికి అన్యమార్గం లేదు' అని సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారు నేడు యిక్కడ ప్రకటించారు. ప్రతి భారతీయుడు జాతీయనిర్మాణ కార్యక్రమానికి వినియోగిస్తే సాలుకు 800 కోట్ల రూపాయిల విలువకలసంపద ఉత్పన్నమౌతుందని చెప్పుతూ శ్రీ జైప్రకాశ్ గారు రాష్ట్ర సేవాదళ వాలంటీర్ల సభలో ఇలా అన్నారు: విదేశీయుల సహాయంవల్ల మనకు తిరిగి పరతంత్రత యేర్పడుతుంది. ఒక్క అమెరికా మాత్రమే మనకు సహాయం చేయగలస్థితిలో వున్నది. రష్యా సహాయం పరిమితంగా వుంటుంది. ఇట్టి పరిస్థితిలో మన అంగి ...

... లాభం కలుగుతుంది. భూమిలేని జన బాహుళ్యానికి యెట్టిలాభమూ కలగదు. భూమిని న్యాయంగా పునర్విభజించడానికి యెక్కువ ప్రాముఖ్యం యివ్వాలని నా అభిప్రాయము. భూదానఉద్యమాన్ని ప్రారంభించిన ఆచార్యవినోబా భావే ప్రశంసనీయుడు. అవసరమైతే శాసనం ద్వారా భూమిని న్యాయంగా పంచడం కాంగ్రెసు ప్రభుత్వవిధి. ఇలా చేసినట్లయితే ప్రభుత్వ ఉద్దేశాల విషయమై ప్రజలకు విశ్వాసం యేర్పడేది. భారత ప్రజలకు యిప్పుడు తమ ప్రభుత్వంపై విశ్వాసం లేకుండా పోయింది. ఇందువల్లనే జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో ప్రజలు హృదయపూర్వకంగా ప్రభుత్వానికి సహాయం చేయటం లేదు" అన్నారు.

ఆంధ్రులకు రష్యా సహాయం

లండను, ఆగస్టు 30: ఆంధ్రులలోని ... సోవియట్ ట్రేడ్ యూనియన్లు 10 వేల టన్నుల బియ్యం, 50 వేల టన్నుల పాలు, 280,000 రూపాయిలు పంపవలెనని ... సోవియట్ ట్రేడ్ యూనియను ... వెలదాత్రి ...

"పరిస్థితినిబట్టి బట్టలపై కంట్రోల్సునూ తొలగిస్తాం"

కేంద్ర పరిశ్రమల మంత్రివాగ్దానం

మదరాసు, సెప్టెంబరు 1: "వస్త్రముల ఉత్పత్తి విషయంలోను ధరల విషయంలోను కంట్రోలు క్రమేపీ పరిస్థితుల ననుసరించి సడలించడమే కేంద్రప్రభుత్వ విధానం. అయితే ఆహారకంట్రోలు తొలగించివేసినమాదిరి వస్త్రకంట్రోలు తొలగించడం మాత్రం సాధ్యం కాదు. ఈ పరిశ్రమ విషయంలో కొంతవరకు కంట్రోలు అవసరమై యున్నదనియే నా అభిప్రాయం." అని యూనియన్ ప్రభుత్వ పరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ...

పూర్తిగా తీసివేయటం సాధ్యంకాదు. అయితే క్రమేపి కంట్రోలు సడలించి స్వేచ్ఛావ్యాపారానికి అవకాశం ఇవ్వడమే ప్రభుత్వం ఉద్దేశ్యం. ధరల కంట్రోలు తీసివేయాలని మీరు కోరియున్నారు. వస్తువులలో న్యాయమైన పోటీఏర్పడి ధరలు ఒకస్థాయికి రాగలవని తోచినట్లయితే ధరల కంట్రోలు వస్తువుల లాభ నిర్ణయము కూడా ప్రభుత్వం వానిచేయటానికి సిద్ధమే. ...

మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు రాగానే వారికి మదరాసు బట్టల వర్తకుల సంఘాధ్యక్షులు శ్రీ వి. సేవరాజులు చెట్టి, శ్రీ ఎతిరాజులు చెట్టి, శ్రీ సి. సూర్యనారాయణ, శ్రీ యస్. శ్రీనివాసన్‌గారు స్వాగతము పలికి హారాలు వేసి ...

సంఘాధ్యక్షుడు శ్రీ సేవరాజులు చెట్టిగారు సంఘంతరఫున యూనియన్ మంత్రికి విజ్ఞప్తిని సమర్పిస్తూ వస్త్ర ఉత్పత్తిమీద ధరలమీద కంట్రోలు తొలగించాలని, ఎక్సైజ్ పన్ను రద్దుచేయాలని, ముతక బ్రాండు బట్టలను ఎగుమతి చేయడం తగ్గించాలని, చేనేత పరిశ్రమదార్లు ... వస్త్ర దుకాణాలు ప్రత్యేకంచాలని విన్నవించారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు సంఘంవారు సమర్పించిన విజ్ఞప్తికి జవాబు ... యిలా చెప్పారు. ...

మూలవ్యాధి, ఏనుగగజ్జి పూర్తిగ కుదుర్చును!

హడెన్సా

రక్తస్రావమును వెంటనే అరికట్టి, యేస్థితిలోనున్న మూలవ్యాధినైనను కుదుర్చును. ఆపరేషన్ అవసరము లేదు. మలద్వారము వద్ద కలుగు దురదను అను నశింపచేయును అపరి వగుళ్లను, వ్రణములను మాన్పును.

LICHENSA
against cutaneous eruption, eczema, herpes (itching and weeping), acute and chronic burns, ulcers of the lower legs

Hadensa
against piles, all sorts of hemorrhoidal complaints, itching, seat worms. Stops bleeding immediately

లిచెన్సా

తడి, పొడి, మరి అన్నిరకముల ఏనుగుగజ్జి మొండి వ్రణములను, చర్మపు పగుళ్లను, బొబ్బలను, దురదలను ఇంకను ఇతర చర్మవ్యాధులన్నిటిని కుదుర్చును.

మూలవ్యాధికి హడెన్సా, ఏనుగ గజ్జికి లిచెన్సా

స్టాకిస్టులు:- మెస్సర్సు దాదా & కంపెనీ, నైనయప్ప నాయక్‌పేట, జి. టి. మద్రాసు.

బెంగుళూరు స్టాకిస్టులు: ... 3-4-5, మార్కెటు ముందుభాగము.

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, నిర్బలత, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగువాటిని ఖండించి, మంచి బలమును వీర్యపుష్టమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు వాడుడు. 20 తులముల డబ్బి రు. 2 పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సంస్థ, పెరిదేపి
(నెల్లూరుజిల్లా)

రాష్ట్ర వార్తలు

'స్థానిక సంస్థలలోను లెజిస్లేటివ్ కౌన్సిల్ లోను ప్రాతినిధ్యం కావాలి'

రాయలసీమ గ్రామ ఉద్యోగుల 11వ మహాసభ తీర్మానాలు

ఈనాం రైతుల సభ ఉపసంఘ సమావేశం

గౌరు లచ్చన్నగారి ప్రకటన

మ్యునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికలు

సాంకేతిక జ్ఞానం పరిశ్రమల సమన్వయం

జాతీయాభివృద్ధికి అవసరమని రాజాజీ ఉద్బోధ

పొన్నూరు సంస్కృతకళాశాల విద్యార్థుల సమ్మె

కృషిక్ పార్టీ — రైతుసంఘ సమావేశం

'అందరూ కోరితే ఒక్క రోజులో రాష్ట్రం వస్తుంది'

మంత్రి పట్టాభి రామారావుగారి ప్రసంగం

జిల్లాకొక అనాధ శరణాలయ స్థాపన: దేవాలయాల కర్తవ్యం

హిందూ మతాదాయ కేంద్ర సంఘ సూచన

అలహాబాదులో విద్యార్థి సంఘం

కృష్ణా, పశ్చిమగోదావరి తాలూకాల్లో కరువుపరిస్థితి

వర్షాలు లేనందున వ్యవసాయ పనులకు ఆటంకం

పనిపాటలు లేక ప్రజలు ఇళ్లు, వాకిళ్లు వదులుకపోతున్నారు

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి [illegible] వ్రాశారు: కృష్ణా జిల్లాలో మెట్ట తాలూకాలైన నందిగామ, నూజివీడు, తిరువూరు తాలూకాల్లో వర్షాలు లేవు. రైతాంగం నిస్పృహతో వున్నారు. వ్యవసాయకూలీలకు పనులు లేవు. మరోవైపున ధాన్యంధరలు పెరిగిపోతున్నాయి. వడ్లు బస్తా 1 కి 39, 40 రూపాయలు, జొన్నలు 50 రూపాయలవరకు అమ్ముతున్నారు. పేద ప్రజలు పనులులేక, తిండి గింజలు కొనుక్కోవడానికి డబ్బులేక చాలా కుటుంబాలు పస్తులతోను, కొన్ని కుటుంబాలు ఒకపూట తిని తినక కాలం గడుపుతున్నారు. [illegible]

[illegible]

...లో పర్యటించాను. అక్కడి ప్రజలు కరువుకు దగ్గరిపరిస్థితిలో వుంది. రాయల సీమ కరువుపరిస్థితులు యిక్కడ సాక్షాత్కరించకుండా వుండాలంటే ప్రభుత్వం వెంటనే ఈ క్రిందివి చేసి పనులు కల్పించాలి. చౌకడిపోలు తెరచి 12 సేర్లు చొ॥ ప్రజలకు ఆహార ధాన్యం సప్లయి చేయాలి. చెరువు మరమ్మతులు ప్రారంభించి వ్రాతి చేయాలి. రోడ్డుపనులు ప్రారంభించి వ్యవసాయ కూలీలకు పనులుకల్పించాలి.

తిరువూరు తాలూకా పరిస్థితి

తిరువూరు కృష్ణాజిల్లా బోర్డు సభ్యులు మురుకుంట్ల వెంకటప్పయ్యగారిట్లా వ్రాశారు. ఈ తాలూకాలోనూ పరిసర ప్రాంతములలోనూ యింతవరకు వ్యవసాయాను కూలముగా వర్షములు కురియలేదు. [illegible]

నూజివీడు తాలూకా పరిస్థితి

[illegible]

నందిగామ తాలూకా పరిస్థితి

[illegible]

పెనుగంచిప్రోలు ఫిర్కాలో వర్షాభావం

పునాసపైర్ల నష్టం

ఈ ఫిర్కాలో వర్షాలులేక పునాస పైర్లు సుమారుగా ఎండిపోయినవి. పశువులకు మేతగూడా లేదు. ఈ ఫిర్కాలో వరిసాగు అధికము. ఇంతవరకూ నార్లు పడలేదు. జొన్నలు క్వాలు బస్తాలేదు. బియ్యం బస్తా 76/-లు అమ్ముచున్నారు.

వణుకు తాలూకా ఆహార సంఘ విజ్ఞప్తి

[illegible]

పోలవరం తాలూకా పరిస్థితి

[illegible]

నెల్లూరుజిల్లా గ్రామాల్లో ధాన్యంధరల పెరుగుదల

[illegible]

ఉదయగిరితాలూకా దుస్థితి

[illegible]

"అనంతపురంజిల్లా పరిస్థితిలో మార్పేమీ లేదు"

తక్షణం సహాయక కార్యక్రమం ప్రారంభం కావాలని శ్రీ వేమారెడ్డి సూచన

కదిరి తాలూకా, తాడిపత్రి, గుత్తి, పెనుకొండ, అనంతపురం, కొంత భాగము మెండుగా కరువు తాలూకాలుగా ప్రకటించాలని [illegible] జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. వేమారెడ్డిగారి విజ్ఞప్తి:

[illegible]

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

[illegible]

చిత్తూరుజిల్లా పరిస్థితి

[illegible]

సత్తెనపల్లి, పల్నాడు తాలూకాల పరిస్థితి

కరువుప్రాంతంగా ప్రకటించాలని రైతుసంఘ కార్యకర్తల విజ్ఞప్తి

సత్తెనపల్లి, ఆగష్టు 31. ఈ తాలూకా రైతు కార్యకర్తల సమావేశం ఈ నెల 24 వ తేదీన [illegible] తాలూకా రైతు సంఘాధ్యక్షులు [illegible] గారి అధ్యక్షతన జరిగినది. అనావృష్టికారణంవల్ల తాలూకా అంతటా కరువుపరిస్థితులు ఏర్పడి, ముఖ్యంగా వ్యవసాయకూలీలు చాలా బాధపడుతున్నట్లు, [illegible]

[illegible] కొండ, ప్రకటించి, గండికోట ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని, మరికొన్ని తీర్మానాలు చేశారు. ఆరాత్రి దర్శి లక్ష్మయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. అబ్బూరు దళంచేత "రైతు విజయం" బుర్రకథ చెప్పబడినది. (ఎ. వి.)

వల్లూరి జామపరిస్థితి

తహసిల్దారుకు విజ్ఞప్తి

[illegible]

ఆంధ్ర రైతుకూలీ ప్రజాపార్టీ వ్యవస్థాపక కార్యదర్శి ప్రకటన

[illegible]

...చాల ఫిర్కాలలో పూర్వపు దారుణ పరిస్థితులు నెలకొంటున్నవి. జొన్న పైర్లన్నీ వాడి ఖర్చులై పోతున్నవి. కూలీలు పనులు లేక చాల ఇబ్బందుల పాలవుతున్నారు. పశువులకు మేతలేక రైతులు చాల కష్టాలు పడుతున్నారు. ఈ తాలూకాలలో కరవు అప్పులివ్వడం నిలిపి వేశారు. గంజి సత్రాలు ఏమాత్రం చాలవు. అందువల్ల వెనువెంటనే ఇప్పటి విరివిగా గంజి కేంద్రాలు పెట్టించాలని, కరవు అప్పులివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తాను. అంతేగాక కొన్ని కరవు పనులుగూడ కల్పించాలని కోరుతున్నాను.

సూర్యాపేట తాలూకాలో ధాన్యంకొరత; ధరల పెరుగుదల

మూడుమాసాలుగా వర్షాలు లేక పునాస పైర్లు పూర్తిగా పోయింది

సూర్యాపేట తాలూకా ఆహార పరిస్థితి సంపూర్ణంగా కరువు రూపంలోకి మారింది. ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. సజ్జలు బస్తా 1 కి రు. 60/-లు చొప్పున, జొన్నలు బస్తా 1 కి రు. 70/- చొప్పున అమ్మబడుతున్నవి. ఆహార ధాన్యాలు ప్రభుత్వం సప్లయి చేస్తోంది. కాని వాటిని కొనుక్కొని జీవితం గడుపుకునే ఆర్థికస్తోమతు సామాన్య ప్రజానీకంలో లేదు. కొన్ని గ్రామాల్లో తమ వాస్తవిక జీవన దుస్థితిని బయట పెట్టుకోలేక, పెట్టుకున్నా ప్రయోజనం లేక ఉపవాసాలు చేస్తూ కాలం గడుపుకుంటున్నారు. [illegible]

సారాకాచిన నేరానికి 17 మంది అరెస్టు

[illegible]

రాయచోటి తాలూకాలో క్షామ పరిస్థితులు

తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి

రాయచోటి, ఆగస్టు 30: ఈ తాలూకా కాంగ్రెసు కార్యవర్గం వారు క్రితంవారం, జి. వంక టరెడ్డి గారి అధ్యక్షతన సమావేశమై, తాలూకాలో క్షామ పరిస్థితులవల్ల జనతో పాటిక అల్లాడుతున్న కూలిజనానికి, పనికల్పించే నిమిత్తం రోడ్డుపనులు ప్రారంభించాలని ముఖ్యంగా, వస్తి పెట్లు తయారైన పనులను మంజూరు చేయించాలని, గండ్లుపడిన చెరువులను బాగుచేయించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

క్షామనివారణార్థం జిల్లాబోర్డు అధ్యక్షునికి పంపిన 8000/- లను, యీ తాలూకాకు వినియోగించి కాంగ్రెసు పలుకుబడిని పెంపొందింప వలెననీ, లోగడ జిల్లాకాంగ్రెసు ఉపాధ్యక్షులు రావుల మునిరెడ్డిగారు చేసిన సూచనను కార్యవర్గం ఆమోదించుతూ, ఆ సూచనను అమలుజరుప వలసిందిగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులను కోరుతూ తీర్మానించారు.

తాలూకాలోని సన్నాక ఉద్యోగులు చేయు సప్లైల పంపకం, తాలూకా కాంగ్రెసు కార్యవర్గముతో సంప్రదించి చేయవలెనని, మైనరు ఇరిగేషన్ కంట్రాక్టు పనులను, గ్రామోద్యోగులకు వదలక, దివాన్లు మంటవారు పెంపిర్ల పద్ధతిని కంట్రాక్టరును యివ్వవలెనని, జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించారు.

కంచాలమ్మగండి ప్రాజెక్టు

రాయచోటి తాలూకా కాంగ్రెస్ కమిటీ తరఫున దుర్గాబాయిగారికి ఒక విజ్ఞాపన సమర్పింపబడినది. అందులో కంచాలమ్మగండి ప్రాజెక్టును నిర్మింప వలసిందిగా కోరుతూ, యిది పూర్తి కానంతవరకూ రాయచోటి తాలూకా క్షామప్రాంతంగానే ఉంటుందని హెచ్చరించారు. కడపజిల్లా వాస్తవ్యులైన పబ్లిక్ వర్క్సు మంత్రి రంగారెడ్డిగారు యీ తాలూకాపట్ల కించిత్తైనా సానుభూతి చూపడంలేదని తెలిపారు.

కంభం తాలూకాలో యింకో 2 గంజి కేంద్రాలు

కంభం, ఆగస్టు 28: ఈ తాలూకాలో ప్రస్తుతం వున్న 33 గంజి కేంద్రాలు గాక, మరో రెండు గంజి కేంద్రాలను యేర్పాటు చేయుటకు అనుమతించ వలసిందిగా తాను కలెక్టరను అడిగినట్లు తహశీల్దారు చెప్పారు.

(2-వ

రేడియో

బుధవారం సెప్టెంబరు 3 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మదరాసు (బి) వలె. 7-30 మ్యాద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా॥. 1-50 తెలుగున వా॥. 2 మదరాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-20 ఎస్. లక్ష్మీకాంతం వీణ. 5-50 ఎం. వినాయకరావు చౌదరి (గాత్రం), 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-20 పిల్లల కార్యక్రమం, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥ 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత శిక్షణ. 7-45 వార్తావిశేషాలు, 8 ఎస్. లక్ష్మీకాంతం వీణ: 8-30 ఎం. వినాయకరావు చౌదరి (గాత్రం), 9 ఆంగ్లమున వా॥, 9-15 శ్రోతలు కోరిన పాటలు (రి).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥. 7-30 ఎ. యస్. కృష్ణమూర్తి: వీణ, 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1.0 మహిళామండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1.50 గానమంజరి (రి) 2-0 తమిళమున వార్తలు 3-10 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 ప్రోగ్రాం ఆర్క సంగీతం (రి).

[illegible]

మద్రాసు (బి)

[illegible]

క్రీడారంగం:

రత్నం స్మారక చదరంగం పోటీలు

మద్రాసు, సెప్టెం 1: కొన్నపూరి ఆంధ్రమహాసభవారు జరుపుతున్న రత్నం స్మారక చదరంగం పోటీలు సెమీఫైనల్స్ స్థాయికి వచ్చాయి. టి. ఎస్. కృష్ణన్ 2-0 తో కె. వి. నీలకంఠన్‌ను, ఎ. వి. శ్రీరాములు 2-0 తో ఎస్. బ్రహ్మానందరావును ఓడించి సెమీఫైనల్సుకు నిలిచారు.

బొంబాయిరాష్ట్ర బాడ్మింటన్ పోటీలు

బొంబాయి, ఆగస్టు 30: వృద్ధిలోకి వస్తున్న 19 ఏండ్ల కాలేజి విద్యార్థి నందూ నటేకర్ నేడు బొంబాయి రాష్ట్ర బాడ్మింటన్ పోటీలలో పురుషుల సింగిల్సులో దేవేంద్రమోహన్‌ను ఓడించి టైటిలును కైవసం చేశారు. స్కోరు ఈ విధంగా వుంది: 10-15, 15-7, 15-12 నటేకర్ దీనితో ఫైనల్సుకు వచ్చారు.

తర్వాత మోహన్, క్షేత్రీ పురుషుల డబుల్సు ఫైనల్సులో 15-9, 10-15, 17-15 తో మనోహర్ జోపట్కర్, రవీంద్రనాథ డోంగ్రేలను ఓడించారు.

క్రికెట్ క్లబ్-సదరన్ కమాండ్ క్రికెట్ పోటీ

[illegible]

డేవిస్‌కప్ టెన్నిస్ పోటీ ఫైనల్

[illegible]

ఆంధ్ర వైద్య కళాశాల

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రారంభం

అధ్యాపకుల జీతనాలు హెచ్చించడం అవసరమని లక్ష్మణస్వామి మొదలియార్ గారి ఉద్బోధన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 30: ఆంధ్ర వైద్య కళాశాలలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకు నిన్న ప్రారంభోత్సవం జరిగింది. మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆర్కాటు లక్ష్మణస్వామి మొదలియార్ గారు ప్రారంభోపన్యాసం చేస్తూ, అధ్యాపకులుగా తగినవారు లభించేటట్లూ, వారు ఈ వృత్తిలో నిలిచిపోయేటట్లూ చేసుకోవలసి వున్నదన్నారు. తగిన జీతనాలిచ్చి అట్టి వారిని సేకరించుకోలేకపోవటం పిసినిగొట్టుతనం కిందికి వస్తుందనీ, మంచి జీతనం తీసుకొనే వ్యక్తి ఇద్దరు వ్యక్తులు చేసే పని చేయగలడనీ అన్నారు.

ఆంధ్రవైద్య కళాశాలలోని డాక్టర్ భాస్కరవిమానన్ పాథాలజీ స్కూలులో ఈ కోర్సులను ఏర్పాటు చేశారు. ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి. ఎస్. కృష్ణగారు [illegible]

[illegible]

పార్థసారథి దేవాలయం అభివృద్ధి

మద్రాసు, సెప్టెంబరు 1: మదరాసు ప్రభుత్వ దేవాదాయాల మంత్రి శ్రీ వెంకటస్వామినాయుడుగారు నిన్న ట్రిప్లికేను పార్థసారథి స్వామివారి ఆలయాన్ని దర్శించారు. దేవాలయ గౌరవ లాంఛనాలన్నీ మంత్రి గారికి జరిగినవి. ఆలయంలో నుంచి దీపస్తంభాలు ఏర్పాటు చేయాలని మతప్రచారానికి ఉపయోగించే ట్రస్టుల నుంచి వసూళ్ళు చేయాలని మంత్రిగారు సూచించారు. [illegible]

రైలు పెట్టెలో మనిషి మొండెం

[illegible]

అఖిలభారత నాట్య పరిషత్ ప్రారంభోత్సవం. పరిషత్ కార్యదర్శి శ్రీమతి లలిత, పరిషత్ ప్రధానాశయాలను వివరించుచున్న దృశ్యం. ఈ ప్రారంభోత్సవానికి భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణన్ కూడా హాజరయినారు.

భారతప్రభుత్వ రైల్వేశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ ఇటీవల మద్రాసులో వివిధకళా సంస్థల ప్రతినిధులను కలుసుకుని గోష్ఠి సలిపారు.

కళారాధకుల వద్ద తక్కువ రైలు చార్జీ వసూలు

ప్రభుత్వం విచారించగలదని ఫిలిం వాణిజ్య సంఘ సూచనకు శ్రీ అలగేశన్ జవాబు

మద్రాసు, సెప్టెంబరు 1: భారత ప్రభుత్వ రైల్వేల ఉపమంత్రి ఒ. వి. అలగేశన్ గారు ఫిల్ము వాణిజ్య సంఘ భవనంలో వివిధ నాట్యకళా సంఘాల ప్రశ్నలకు సమాధానంగా నటకులు, సంగీత విద్వాంసులు మున్నగు కళారాధకులను రైలు ప్రయాణాలలో రాకపోకల తగ్గింపురేట్లు ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందనీ, ఈ [illegible]

[illegible]

నాలతో సభ ముగిసింది.

అలగేశన్ గారు ఆదివారం ఉదయం విజయవాడనుంచి మద్రాసు వచ్చారు. రంజోలేడి దాకా మద్రాసులో వుండి తర్వాత చెంగల్పట్టు వెడతారు. వారు శ్రీ ఎం. భక్తవత్సలంగారి తోంపో బసలో మకాం చేస్తున్నారు.

గవర్నరు పట్టాభిగారి సేవాసక్తి

వారానికి 6 గంటలు సమాజానికై పాటుపడడానికి సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 31: మధ్యప్రదేశ్ గవర్నరు మాన్య శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు వారానికి 6 గంటలు సమాజ సేవకు వినియోగింప సమ్మతించినట్లు భారత సేవక సమాజపు జాతీయ కౌన్సిలు కార్యదర్శి శ్రీ దుర్గాబాయమ్మగారు ఇవాళ ఇక్కడ చెప్పారు. సమాజ సభ్యత్వపు దరఖాస్తు ఫారములో పట్టాభిగారు సంతకం పెట్టినట్లుకూడా ఆయన చెప్పింది.

దుర్గాబాయమ్మగారు నాగపూరునుంచి ఇవాళనే తిరిగివచ్చారు.

"దాక్షిణాత్యులు హిందీ నేర్చే రోజు వస్తుంది"

మధ్యప్రదేశ్ గవర్నరు విశ్వాసం

బొంబాయి, ఆగస్టు 31: మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ మంగళదాస్ పక్వాసాగారు బొంబాయి రాష్ట్ర హిందీ ప్రచార స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ హిందీని భారతి అని పిలవాలన్నారు. "మన దేశం పేరు భారత అవడంవల్ల మన జాతీయభాష పేరు భారతిగా వుండాలి. ఇందువల్ల హిందీకి రాష్ట్రీయ స్వరూపం పోయి జాతీయ స్వరూపంవస్తుంది. హిందీ జాతీయభాష అవడంవల్ల దేశభాషలకు యేహానీ కలగదు. ఇప్పుడు దాక్షిణాత్యులు హిందీకి ఆక్షేపణ తెలుపుతున్నారు. కాని దాక్షిణాత్యులు ఉత్తరదేశానికివచ్చి ఉత్తరాది విద్యార్థులకు హిందీ నేర్పేరోజు వస్తుంది" అని పక్వాసాగారు అన్నారు.

పురుషోత్తమదాస్ టాండన్ ఉద్బోధ

కాన్పూరు, ఆగస్టు 31: భారత ప్రజలు హిందీని ప్రోత్సహించడానికి తీవ్రకృషి చేయాలి. హిందీని ప్రోత్సహించనివారిని వచ్చే ఎన్నికలలో ప్రతిఘటించాలి అని మాజీకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ నేడు యిక్కడ ఉద్బోధించారు. దేశ విజ్ఞానాన్ని రక్షించి కలిపి ఒక్క హిందీమాత్రమే అనే విశ్వాసాన్ని పురుషోత్తమ దాసుగారు వెలిబుచ్చారు.

నేపాల్ మాజీప్రధానిపై క్రమశిక్షణ చర్య ధృవీకరణ

నేపాలు కాంగ్రెసు సర్వసభ్య సమావేశనిర్ణయం

ఖాట్మండూ, ఆగస్టు 31: నేపాలు మాజీ ప్రధాని శ్రీ ఎమ్. పి. కొయిరాలాను, ఇంకా ఇద్దరు మాజీ కాంగ్రెసు మంత్రులను పెంతోంబ్లవరకు కాంగ్రెసు నుండి బహిష్కరించిన పార్టీ కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని నే. నే. కాంగ్రెసు కమిటీ నేడు రహస్య సమావేశంలో ధృవపరిచింది. నిర్ణయాన్ని ధృవపరచడానికి అనుకూలంగా 118 మంది ప్రతి [illegible]

[illegible]

విజయవాడ మున్సిపల్ ఎన్నికలు

18 స్థానాలకు సోషలిస్టుల పోటీ

విజయవాడ, ఆగస్టు 30: పట్టణ సోషలిస్టు పార్టీవారి ఎన్నికల ఉపసంఘం నిన్న రాత్రి శ్రీ ఎ. బి. ఎ. సోమసుందరాజులు గారి అధ్యక్షతను సమావేశమై పట్టణములోని 32 వార్డులలోని 36 సీట్లలో 18 సీట్లకు అభ్యర్థులను నిలబెట్టుటకు నిశ్చయించారు.

పట్టణములోని 1 వ వార్డులో శ్రీరాంపల్లి శోభబాబు, 6 వ వార్డులో డాక్టరు డి. లక్ష్మణరావు, 8 వ వార్డులో శ్రీ యి. కోటేశ్వరరావు, 18 వ వార్డులో శంకర కృష్ణమూర్తి, 25 వ వార్డులో వి. విశ్వేశ్వరరావు, 20 వ వార్డులో డి. భద్రరావు, 23 వ వార్డులో ఎ. త్రియంబకం, 30 వ వార్డులో జె. భద్రయ్యగారలను అభ్యర్థులుగా నియమించారు మిగత 2, 7, 12, 14, 16, 17, 19, 26, 27 వార్డులలో అభ్యర్థుల పేర్లు త్వరలో ప్రకటింపబడగలవు. (స్వ. వి.)

ఆస్పత్రి నిర్మాణస్థలం

మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు పరిశీలన

మద్రాసు ప్రభుత్వ మెడికలు సర్వీసెసు డైరెక్టరు డా॥ అరుణాచలంగారు యిక్కడికి వచ్చి సర్కారు హాస్పిటలు నిర్మించుటకు విజయవాడ హాస్పిటలు కమిటీవారిచే ప్రతిపాదింపబడి ప్రభుత్వముచే మంజూరు చేయబడిన [illegible]

[illegible]

అరుణాచలంగారు హామీ యిచ్చారు.

శ్రీ విల్సన్‌గారి వివాహం

విజయవాడ, ఆగస్టు 30: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులు శ్రీ టి. జె. యస్. విల్సన్ గారికిన్ని శ్రీ గాలివందనంగారి కుమార్తె యిందిర గారికిని యినాగోజు కృష్ణా సిమెంటు ఫాక్టరీ కాలనీలో అతి వైభవంగావివాహం జరిగింది.

నూతన దంపతులను ఆశీర్వదిస్తు మధ్యప్రదేశ గవర్నరు డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు, పశ్చిమ బెంగాలు గవర్నరు సి. హెచ్. సి. ముఖర్జీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు, ఫాదర్ డిసోజా, మద్రాసు ఆర్థికశాఖా మాత్యులు శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు, మొదలగు ప్రముఖుల నుండి సందేశములు వచ్చినవి.

వివాహమునకు శ్రీయుతులు ఒ. వి. అలగేశన్ (కేంద్ర డిప్యూటీ మంత్రి) బులుసు పట్టాభిరామారావు (మద్రాసు గ్రామాభ్యుదయ శాఖామంత్రి) నీలం సంజీవరెడ్డి (ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు) మండలికంటి తిరుపతిరావు, మద్దుకూరిచిన్నం, యం. యల్. సి. ఆలపాటి వెంకటరామయ్య యం. యల్. ఎ, పాములపాటి కృష్ణయ్య చౌదరి, నార్ల వెంకటేశ్వరరావు (సంపాదకులు) వేమూరి కోటయ్య, చెట్టినాడ్ కుమారరాజా అలగేశ్వరస్వామి, స్థానిక ప్రముఖులు అనేకులు వచ్చారు.

[illegible]

సభలు-సమావేశాలు

[illegible]

"రాజాజీ మాకు శత్రువు కాదు"

కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వివరణ

మదురై, ఆగస్టు 31: కమ్యూనిస్టులకు మద్రాసు ముఖ్యమంత్రి ఇప్పటికీ శ్రీ రాజగోపాలాచారి తమ శత్రువని కమ్యూనిస్టులు అనుకోవటం లేదనీ, కమ్యూనిస్టుపార్టీ శత్రువు ప్రజల దుర్భర దారిద్ర్యమనీ, ప్రజల కష్టాలను తొలగించ ప్రయత్నించే వారందరూ కమ్యూనిస్టుపార్టీ మిత్రులే అని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ గారు నేడు యిక్కడ సభలో కమ్యూనిస్టు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ పి. రామమూర్తి ఎమ్. ఎల్. ఏ. తో సహా ఘోష్ గారు నేటిఉదయం ఇక్కడికి వచ్చారు.

శాంతి ఉద్యమం

నగరంలో సభ

మదరాసు, ఆగస్టు 31: మదరాసు నగర శాంతిమహాసభ ఇవాళ గోఖలే హాల్లో శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత క్రింద జరిగింది.

శ్రీ టి. వి. కల్యాణసుందర మొదలియార్ మహాసభను ఉపక్రమిస్తూ ప్రపంచం యుద్ధనాశనం కానుండ చేయుటయే శాంతిఉద్యమం యొక్క పరమావధియని, [illegible]

[illegible]

వర్తమానకాలపు ప్రజలు [illegible] బాగుపడుతున్న పోరాటమును బలపర్చుటకూ, అగ్రరాజ్యాలను కలుసుకొని సమాగమయత్నాలు ఇంతకాలం జరిగినట్లుచూసి ఫలసిందని [illegible] రాధాకృష్ణను కోరుతూ తీర్మానాలు చేశారు.

నేటి కవితా పరిణామము

మదరాసు, ఆగస్టు 29: ఉస్మానియా కళాశాల ఆంధ్ర వాఙ్మయ సమితి యాజమాన్యమున "నేటి కవితా పరిణామము" విషయమును గురించి ఇవ్వాళ సాయంత్రము మాట్లాడుచు శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారు విద్యార్థుల వాఙ్మయము నందభిరుచి కలిగియుండవలెనని ఉద్బోధించారు. సాహిత్యాభివృద్ధికి విద్యార్థులు కృషి చేయవలయునని అందుకై వారిలోని రచనాశక్తిని ప్రోత్సహించుకోవలసి యుంటుందని కూడా కోరారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ వల్లూరి సత్యనారాయణగారు, ఆధునిక కవులు దివ్యముగా రచించుచున్నారనియూ కొన్ని కొందరి భావములు చదువరులకు స్పష్టముగా బోధపడటం లేదనియూ, వారు సులభశైలితో స్పష్టముగ రచించవలయునని సలహానిచ్చారు.

శ్రీ పి. వి. [illegible] వందన సమర్పణముతో ప్రారంభమయి శ్రీ సి. శ్రీనివాసగారి అభివందనములతో సభ ముగిసింది.

వ్యాయామ విద్యావ్యాప్తి

ఆటంకాలు

మదరాసు, ఆగస్టు 30: [illegible] వల్ల ఈ సంవత్సరం రాష్ట్రంలో వ్యాయామ విద్యావ్యాప్తికి అవకాశం లేకపోయిందని [illegible] కేంద్ర మంత్రి రాను [illegible]

[illegible]

గమనిక

[illegible]

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.